RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం 20-03-2025

సంపుటి : 2 | సంచిక : 283 | పేజీలు : 8 | వెల రూ. :5/-

| | |
|---|---|
| మొత్తం బడ్జెట్ | రూ. 3,04,965 కోట్లు |
| రెవెన్యూ వసూళ్లు | రూ. 2,29,720 కోట్లు |
| రెవెన్యూ వ్యయం | రూ. 2,26,982 కోట్లు |
| రెవెన్యూ మిగులు | రూ. 2,738.33 కోట్లు |
| మూల వ్యయం | రూ. 36,504 కోట్లు |
| అప్పుల అంచనా | రూ. 5,04,814 కోట్లు |
| సొంత పన్నుల రాబడి | రూ. 1,45,419 కోట్లు |

## ఏ రంగానికి ఎంత బడ్జెట్?

- రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
- జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
- 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేడెట్ స్కూల్స్
- హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం,
- కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
- ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
- రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
- వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
- రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ
- ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
- సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
- ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
- త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ
- గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
- రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
- ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు
- రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
- 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
- క్రీడలు రూ.465 కోట్లు
- అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు
- దేవదాయ శాఖ రూ.190 కోట్లు
- హోంశాఖ రూ.10,188 కోట్లు
- చేనేత రూ.371 కోట్లు
- మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
- పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
- విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
- వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
- మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
- నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
- రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
- పర్యాటక శాఖ రూ.775 కోట్లు
- ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు
- మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
- పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
- పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
- విద్యాశాఖ రూ.23,108 కోట్లు

# రూ. 3,04,965 కోట్లు

# ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్



### పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క
- తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మూల వ్యయం రూ.36,504 కోట్లు

2 లో

2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడిరచారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

---

## బడ్జెట్ పేరుతో ప్రజలను
# దారుణంగా మోసం



- పొంతన లేని కేటాయింపులతో గారడీ
- 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
- కేంద్రమంత్రి బడంఇ సంజయ్ విమర్శలు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు

మిగతా 2లో



# అబద్ధాలతో నిండిన బడ్జెట్

### వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు: తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్ధాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్‌రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ

మిగతా 2లో

### చిన్నారులని విక్రయిస్తున్న
# ముఠా అరెస్ట్

- 12 మంది చిన్నారులను రక్షించిన చైతన్యపురి పోలీసులు
- ఏడు మంది అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిలు
- ఒక అబ్బాయి మినహా అంతా సంవత్సరంలోపు చిన్నారులే
- చిన్నారుల తల్లిదండ్రుల ఆచూకీ కోసం పోలీసుల ప్రయత్నాలు
- మధురానగర్ లోని శిశు విహార్ కు తరలింపు
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

2 లో





# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

- 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం
- తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం
- సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ





**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటుకు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టుబడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్‌గా ఎంచుకున్నట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటుతో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

# అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు

- రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**

రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడిరది.

# అబద్ధాలతో నిండిన బడ్జెట్

మొదటిపేజీ తరువాయి

లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటులో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండిరచిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీల కోసం రూ.250 కోట్లు కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టుగా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్‌రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

మొదటిపేజీ తరువాయి

ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడిరచారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్ని గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్ 2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్ 2 ద్వారా హెచ్‌ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ రూ.24,439 కోట్లు, విద్యాశాఖ రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862కోట్లు,పశు సంవర్ధకశాఖ రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ రూ.5,734కోట్లు, కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ రూ.3,527 కోట్లు, ఐటీ రంగం రూ.774 కోట్లు, విద్యుత్ రంగం రూ.21,221 కోట్లు, వైద్య రంగం రూ.12,393 కోట్లు,పురపాలక రంగం రూ.17,677 కోట్లు,నీటి పారుదల శాఖ రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం రూ.775 కోట్లు,క్రీడలు రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు రూ.56,084 కోట్లు, రైతు భరోసా రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

## మూడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉంది

- కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది
- బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించింది: భట్టి



2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడిరచారు.

## బడ్జెట్‌లో ప్రవచనాలు

# ఎక్కువ పైసలు తక్కువ

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు**



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.




# చిన్నారులని విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

హైదరాబాద్ చైతన్యపురి ప్రాంతంలో ఓ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు గుంపు రూపంలో ఉన్నారని సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే అక్కడకు చేరుకున్నారు. అక్కడ కొంతమంది చిన్నారులను దాచుకొని ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే దగ్గరకు వెళ్లి చూడగా.. 12 మంది చిన్నారులు కనిపించారు. వీరిలో 7గురు అమ్మాయిలు, 5గురు అబ్బాయిలు ఉన్నారు.

ఒక అబ్బాయి మాత్రమే సంవత్సరానికి పైగా వయస్సు కలిగి ఉండగా.. మిగతా చిన్నారులు అతి చిన్న వయస్సు గలవారు. పోలీసులు వారిపై కేసు నమోదు చేసి.. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా.. నిందితులు ఈ చిన్నారులను వేరే చోటికి తరలించడానికి సిద్ధపడినట్లు గుర్తించారు. పోలీసులు తీసుకున్న చర్యలు.. ఈ చిన్నారుల జీవితాలను తప్పించడానికి ఎంతో కీలకంగా మారాయి. పోలీసులు ఆ 12 మంది చిన్నారులను కాపాడిన తర్వాత.. వారి తల్లిదండ్రుల ఆచూకీ కోసం చర్యలు ప్రారంభించారు. చిన్నారుల తల్లిదండ్రులను వెతికేందుకు.. అనేక ప్రాంతాల్లో పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆలోపు వీరిని మధురా నగర్ ప్రాంతంలోని శిశు సంరక్షణ కేంద్రం సంరక్షణలో ఉంచారు.

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

మొదటిపేజీ తరువాయి

మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండిరగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటుంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్ధాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లుగా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్ధాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్టెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

20.03.2025 గురువారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న

- ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు
- 6 గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీలకు మంగళం
- అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్
- ఇది 40% కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్
- ఇచ్చిన మాటకు కాకుండా ఢల్లీకి మూటలు పంపడం పైననే దృష్టి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
రేవంత్ రెడ్డి అసమర్థతకు, చాతకానితనానికి, పరిపాలన వైఫల్యానికి నిలువుటద్దం ఈ బడ్జెట్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. . నమ్మి ఓటేసిన పాపానికి నాలుగు కోట్ల మందిని కాంగ్రెస్ నిలువునా ముంచిందని విమర్శించారు. పదేళ్ల ప్రగతి రథచక్రానికి పంచర్ చేసిన బడ్జెట్ ఇదని మండిపడ్డారు. ఇచ్చిన మాటకు కాకుండా ఢల్లీకి మూటలు పంపడం పైననే బడ్జెట్ లో దృష్టి పెట్టారన్నారు. తెలంగాణ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమానికి పెను ముప్పులా ఉన్న 40% కమిషన్ కాంగ్రెస్ బడ్జెట్ ను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.

కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, ఆడబిడ్డలు, రైతులు, రాష్ట్ర బడ్జెట్ పట్ల ఎంతో ఆశతో ఎదురు చూశారు. కానీ భట్టి విక్రమార్క గంటన్నర సుదీర్ఘ ఉపన్యాసం తర్వాత ఆరు గ్యారంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీ లు అనే మాటకు పాతర వేశారు. నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఏ మహిళలకైతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందో ఇప్పుడు ఆ మహిళలంతా ఈ బడ్జెట్ను చూసి షాక్ అయ్యారు. వంద రోజుల్లో 4000 రూపాయల పెన్షన్ వస్తుందని ఎదురుచూసిన వృద్ధులకు నిరాశ మిగిలిందని అన్నారు.తుల బంగారం దిక్కులేదు. నెలకు 2500 రూపాయల మహాలక్ష్మి దిక్కులేదు. నెలకు 4000 రూపాయల పెన్షన్ ఊసే లేదు.

కెసిఆర్ గారి ప్రభుత్వంలో నేతన్నకు పెద్దపీట వేస్తూ చేనేతకు పెట్టిన బడ్జెట్ 1200 కోట్ల రూపాయలు. కానీ ప్రస్తుత బడ్జెట్లో వారికి కేవలం 370 కోట్లు మాత్రమే కేటాయించారు. ఫ్రీ బస్సుతో ఓవైపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. కానీ వారికి హామీ ఇచ్చిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి ఈ బడ్జెట్లో అతీగతి లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వాళ్ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

స్విగ్గి,జొమాటో లాంటి గిగ్ వర్కర్ల కోసం ఒక బోర్డు పెడతామని రాహుల్ గాంధీ గారే స్వయంగా చెప్పారు వారి గురించి కూడా ఒక మాట లేదు.73% ఫిట్మెంట్ లొ కేసీఆర్ గారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేస్తే వారికి ఇంకా ఎక్కువ న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చి వారి గురించి బడ్జెట్లో ఒక మాట కూడా చెప్పలేదు పిఆర్సి గురించి కానీ పెండిరగ్లో ఉన్న ఐదు డిఏ ల గురించి కానీ ఒక మాట కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించలేదు. కులగణన పేరుతో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని దారుణంగా మోసం చేసింది. యాదవ సోదరులకు ఇస్తానన్న గొర్ల గురించి ఈ ప్రభుత్వం బడ్జెట్లో పట్టించుకోలేదు. వైన్ షాపుల్లో 25% రిజర్వేషన్ ఇస్తానని గౌడ్ అన్నలకు ఇచ్చిన హామీని ఈ బడ్జెట్లో పట్టించుకోలేదు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షలు దళితులకు ఇస్తామని గొప్పగా చెప్పుకొని దళితులకు వెన్నుపోటు పొడుస్తూ ఈ బడ్జెట్లో అంబేద్కర్ అభయ హస్తం గురించి మాట మాత్రం కూడా ప్రస్తావించలేదు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో హామీ ఇచ్చారు. కానీ ఇవాళ నిరుద్యోగుల ఊసే ఎత్తడం లేదు.

కెసిఆర్ గారి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లు, చేసిన రిక్రూట్ మెంట్లకు అపాయింట్మెంట్ లెటర్లు ఈ ప్రభుత్వం ఇస్తూ తమ ఘనతగా చెప్పుకుంటుంటే నిరుద్యోగులు నవ్వుకుంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్లో లేదు. 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలనే నడపలేని అసమర్థులు 83 పైచిలుకు గురుకుల విద్యార్థులు చచ్చిపోతే ఏమి చేయలేని అసమర్థులు కొత్త స్కూళ్లు కడతామని బిల్డప్ ఇవ్వడం సిగ్గుచేటు ఇవాళ హైదరాబాద్ మహానగరం అధ్వాన నగరంగా మారింది. మున్సిపల్ శాఖను నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి అసమర్థతతో పనులన్నీ పెండిరగ్లో పడిపోయాయి. పేదలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే కనీసం గోలీలు ఇచ్చే దిక్కులేదు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నాభిన్నం చేసింది. లియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ చేస్తామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలకు ట్రిలియన్లో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదు. ట్రిలియన్ డాలర్లు అప్పు మాత్రం చేసేలాగా ఉన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో నాలుగు లక్షల 17 వేల కోట్ల రూపాయల అప్పు చేస్తే ఆరోజు కాంగ్రెస్ నేతలు కారు కూతలు కూశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఒక్క సంవత్సరంలో లక్ష 60 వేల కోట్లు చేసింది . ముఖ్యమంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారు. 20% కమిషన్ పాలన దేశానికి సిగ్గుచేటు. 6 గ్యారంటీల అమలను పక్కనపెట్టి ఢల్లీకి మూటలు పంపడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది.మూసి లూటిఫికేషన్ మాత్రమే రేవంత్ ప్రథమ ప్రాధాన్యం. ఆ లూటిఫికేషన్ ద్వారానే ఢల్లీకి మూటలు పంపుతున్నారు. ఏ ఒక్క ఊర్లోనైనా వందకు వందశాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేస్తే మా శాసన సభ్యత్వాలను వదులుకుంటామని చేసిన చాలెంజ్ కు ప్రభుత్వం ఇప్పటిదాకా స్పందించలేదు. కోటిమంది రైతు కూలీలకు 12000 ఇస్తామని హామీ ఇచ్చి దాని గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ బడ్జెట్లో మాత్రం దాన్ని ప్రారంభించామని చెప్పుకుంటున్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా రైతు కూలీలు తమకు ?12,000 వచ్చాయని చెప్తే ఏ శిక్ష కైనా సిద్ధం. నిన్నటిదాకా 20% కమిషన్ గా ఉన్న ప్రభుత్వాన్ని, 40 శాతం కమిషన్ ప్రభుత్వంగా మార్చి ఢల్లీకి మూటలు పంపేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. రేవంత్ తెలివి తక్కువ తనం వల్ల ప్రభుత్వ అసమర్థ వల్లనే 73 వేల కోట్ల ఆదాయం పడిపోయింది. రేవంత్ రెడ్డి నెగిటివ్ పాలసీస్, నెగిటివ్ పాలిటిక్స్ వలన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గింది. మీడియా ముందు రంకెలు వేసే రేవంత్ రెడ్డి అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పాలి. తమ బడ్జెట్ వాస్తవాలకు దగ్గరగా ఉంది. నేల విడిచి సాము చేయలేదని , గాల్లో మేడలు కట్టడం లేదని గత బడ్జెట్లో భట్టి గారు గొప్పగా చెప్పుకున్నారు. కానీ బడ్జెట్ ఎందుకు అంచనాలకు చేరుకోలేకపోయింది. 73 వేల కోట్ల ఆదాయం తగ్గిందని ముఖ్యమంత్రి ఎందుకు చెప్తున్నారో బట్టి విక్రమార్క గారు సమాధానం చెప్పాలి. నమ్మి ఓటేసిన పాపానికి నాలుగు కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది. పదేళ్ల ప్రగతి రథచక్రాన్ని పంచర్ చేసిన బడ్జెట్ ఇది.

రేవంత్ రెడ్డి అసమర్థతకు చాతకానితనానికి, పరిపాలన వైఫల్యానికి నిలువుటద్దం ఈ బడ్జెట్ . పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గట్టిగా పడ్డ పునాది కాంగ్రెస్ ఒక సంవత్సరం పాలనలోనే బీటలు వారింది. ఆకాశం నుంచి పాతాళానికి ఆర్థిక వ్యవస్థ కూరుకుపోతున్నది. ఇందుకు కాంగ్రెస్ పార్టీని బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఆనాడు మేము సంవత్సరానికి 40,000 కోట్లు అప్పు చేస్తే కాంగ్రెస్ నేతలు రంకెలు వేసి నోటికొచ్చిన మాటలు మాట్లాడారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఒక్క సంవత్సరంలోనే 1,60,000 కోట్ల అప్పుచేసి ఒక్క కొత్త ప్రాజెక్టు ఒక కొత్త పథకాన్ని కూడా ప్రారంభించలేదు. మళ్లీ లక్షల కోట్ల అప్పుకు ఈ బడ్జెట్లో టార్గెట్ పెట్టుకున్నారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుందనేది పాత సామెత. ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అవుతుందనేది కొత్త సామెత. కాంగ్రెస్ ఉంది అంటేనే కరెంటు ఉండదు కాంగ్రెస్ కరోనా వైరస్ కంటే ప్రమాదం. కాంగ్రెస్ పాలనలో సంక్షేమానికి సమాధి. అభివృద్ధి అడ్రస్ గల్లంతు. ప్రజలకు ఇచ్చిన హామీలకు గోరి. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం 6000 కోట్ల రూపాయలను పప్పు బెల్లం లాగా పంచి పెట్టాలని అనుకుంటున్నారు. తెలంగాణ సొత్తును కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు. కాంగ్రెస్ కార్యకర్తలకు 6000 కోట్లు ఇవ్వడం యువ వికాసం కాదు తెలంగాణ వినాశనం. ఇప్పటికైనా ఢల్లీకి మూటలు పంపే అలవాట్లు మానుకొని రైతుల ఆత్మహత్యల మీద దృష్టి పెట్టాలి. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే సిగ్గు లేకుండా ఈ ప్రభుత్వం అందాల పోటీలు పెడుతుంది. ఆ విషయాన్ని కూడా బడ్జెట్లో చెప్పుకోవడం సిగ్గుచేటు. ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ ను మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.



## జగిత్యాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**జగిత్యాల, ప్రభాతసూర్యుడు :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించిన సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన,కాంగ్రెస్ నాయకులు కార్యక్రమం నిర్వహించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, అది శ్రీనివాస్ కు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, నాయకులు గుండా మధు,లైశెట్టి విజయ్, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు,ఊత్తురి గంగాధర్, కొంద్ర జగన్, స్వామిరెడ్డి,ధ్యావార శ్రీనివాస్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న సేవలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**జగిత్యాల, ప్రభాతసూర్యుడు :**
బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అంజిరెడ్డికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణాలతో స్వాగతం పలికారు.అనంతరం అంజన్న ను దర్శించుకోగా అంజిరెడ్డి గోత్ర నామధులతో పూజారులు అర్చనలు చేసి ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, భావన ఋషి , మ్యన మహేష్ బాబు, బండారి మల్లికార్జున్,మల్యాల మండలం సీనియర్ నేత బొట్ల ప్రసాద్, మల్లేష్ యాదవ్, బింగి వేణు , బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయండి

**మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన యాదవులు.**



**కమాన్ పూర్, ప్రభాతసూర్యుడు:**
రామగిరి మండలం కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ అర్జీత్రి జనరల్ మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు అనంతరం మంత్రి గారిని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య ,ఓర్రే సదయ్య,బనుక అంజయ్య, మేకల ఓదెలు,శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య,కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల, ప్రభాతసూర్యుడు :**
నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.బుధవారం రోజున జిల్లా లోని రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగే ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించి. నెల రోజుల వరకు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి. ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ వర్క్స్ అని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాగునూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవాఖాన నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించి. 2 నెలల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్లు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపడుతున్న సిసి రోడ్డు వర్క్స్ అన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో, మధు సుధన్, డిఈ మిలిందు, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : కమిషనర్ ఏవీ రంగనాథ్

**హైదరాబాద్,ప్రభాతసూర్యుడు:**
హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.



## అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల నరసింహ**

**అబ్దుల్లాపూర్ మెట్, - ప్రభాత సూర్యుడు :**
పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల నర్సింహ, మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్ లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం మత్తు గూడ లోని వెంకటేశ్వర కాలనీలో కొందరు అక్రమ నిర్మాణదారులు నాలా కన్వర్షన్, నిర్మాణ అనుమతులు లేకుండా భారీ షెడ్లు, వ్యాపార సముదాయ మడిగెలు నిర్మిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. గత సంవత్సర కాలంగా ఇదంతా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మార్చుకొని అక్రమ నిర్మాణదారులను అవినీతి అధికారులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసుక్క రవి కుమార్, ఎండి యాకూబ్ లో పాల్గొన్నారు.

ఎడిటోరియల్

# ఆస్ట్రోనట్స్ సేఫ్ ల్యాండ్



## పూర్తిగా కోలుకోవడానికి 6 నెలల టైమ్

వ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యారు.. డ్రాగన్ వ్యోమనౌక సముద్ర తీరంలో ల్యాండ్ అవ్వగానే.. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్‌ను వెలికితీస్తాయి. ఆ తర్వాత ఆస్ట్రోనాట్‌లను స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు.. ఊహించని సవాళ్లు, చారిత్రాత్మక క్షణాలతో నిండిన ఈ మిషన్ సేఫ్ గా ముగియడంతో ఆనందం వెల్లివిరిసింది. 286 రోజుల తర్వాత సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లు సురక్షితంగా పుడమిని చేరినట్లు నాసా ప్రకటించింది..ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ క్రూ`9 మిషన్ భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన క్షణాలను నాసా టీ, యూట్యూబ్, ఔరూంGలో లైవ్ ప్రసారం చేసింది.. దివి నుంచి భువికి చేరిన వారిలో సునీతా విలియమ్స్, విల్మోర్‌తో పాటు స్పేస్ఎక్స్ క్రూ`9 వ్యోమగామి నిక్ హేగ్, రష్యన్ వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నారు. వ్యోమగాముల జీవితం ఓ సాహసం. అంతరిక్షంలోకి వెళ్లడమే ఓ సాహసం అయితే అక్కడ వాతావరణాన్ని తట్టుకుని నిలబడటం, తిరిగి భూమిపైకి వచ్చిన తర్వాత ఈ వాతావరణంలోకి మారే సమయంలో వారి జీవన గమనం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటుంది.అలాంటిది పలుమార్లు అంతరిక్షయానం చేసిన సునీతా విలియమ్స్ గతంలో చాలా సార్లు ఇలాంటి అనుభవాలను ఎదుర్కొన్నారు. అయితే ఈసారి ఆమెకి మరో పెద్ద సవాల్ ఎదురైంది. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో అక్కడి వాతావరణానికి అలవాటు పడిన ఆమె రేపటి నుంచి భూమి వాతావరణానికి అడ్జస్ట్ కావాల్సి ఉంటుంది.వ్యోమగాములు శారీరకంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటారు, మానసికంగా కూడా మరిన్ని సవాళ్లను వారు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ. స్పేస్ లో వారు ఉన్న ఆ కాస్త ప్లేస్ లోనే ఒంటరిగా జీవితం గడపాల్సి ఉంటుంది. అంతరిక్ష కేంద్రంలో మరో వ్యక్తి తోడు ఉన్నా కూడా ఇరుగు పొరుగుతో మాట్లాడినట్టు అక్కడ కబుర్లు, కాలక్షేపానికి చోటు ఉండదు. అందుకే నిరంతరం తమ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ తిరిగి భూమిపైకి వెళ్లే సమయం వరకు ఆరోగ్యంగా ఉంటూ సమయం కోసం వేచి చూస్తుంటారు వ్యోమగాములు. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ కాబట్టి.. దానికి తగ్గట్టే వారి జీవన విధానం మారిపోతుంది. ముఖ్యంగా గురుత్వాకర్షణ శక్తి లేకపోవడం వల్ల మానవ శరీరంలో కండరాలు ఇబ్బంది పడతాయి. వాస్తవంగా గురుత్వాకర్షణ శక్తి ఉంటే కండరాలకు పని ఉంటుంది. అది లేకపోవడం వల్ల కండరాలు ఎక్కువ కష్టపడాల్సిన అవసరం లేదు. ఒకరకంగా ఈ స్థితి కండరాల క్షీణతకు దారి తీస్తుంది.అంతరిక్షంలో మానవ శరీరంలోని ఎముకలు తమ ద్రవ్యరాశిని 1 నుంచి 2 శాతం కోల్పోతాయి. ఆస్టియో పోరోసిస్ లాగా ఎముకలకు నష్టం జరుగుతుంది. ఎముకల సాంద్రత తగ్గుతుంది, వాటిల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత ఆ నష్టం నుంచి కోలుకోడానికి వారికి సరైన వ్యాయామం అవసరం. పూర్తిగా కోలుకోడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని అంచనా.అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చిన తర్వాత హృదయ స్పందనలు, రక్త సరఫరా వంటి వాటిల్లో కూడా సమతుల్యత లోపించే ప్రమాదం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత వ్యోమగాములకు తరతిరగడం వంటివి సహజం. దీన్ని నివారించేందుకు వారికి రోజుల తరబడి బెడ్ రెస్ట్ అవసరమని చెబుతుంటారు వైద్యులు. తిరిగి వారు సాధారణంగా నడవడం, ఇతర పనులు చేసుకోడానికి తగిన సమయం ఇస్తారు.అంతరిక్ష కేంద్రంలో రక్తంతోపాటు శరీరంలోని ఇతర ద్రవాల ప్రవాహం ఎక్కువగా తలవైపునకు ఉంటుంది. అందుకే వ్యోమగాములకు ముఖాల వాపు సహజ లక్షణం. వారు భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత రక్తపోటులో అసహజ మార్పులు కనిపించవచ్చు. వారు పడుకొని ఉంటే రక్తపోటు సాధారణ స్థాయిలో ఉంటుంది. నిలబడితే మాత్రం రక్తపోటు తక్కువగా ఉండే ప్రమాదం ఉంది.అంతరిక్ష కేంద్రంలో బ్యాక్టీరియా, వైరస్ లకు చోటు ఉండదు కాబట్టి శరీరంలో ఉండే రోగ నిరోధక వ్యవస్థ కూడా పూర్తిగా చప్పబడి ఉంటుంది. భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత దాని అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే అప్పటికే బలహీన పడిన రోగనిరోధక వ్యవస్థ తిరిగి పూర్తిస్థాయిలో పనిచేయడానికి, శరీరానికి రక్షణ కవచంలా ఉండటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. అంతరిక్షంలో రేడియేషన్ ప్రభావానికి ఎక్కువగా శరీరం గురవుతుంది. భూమిపైకి తిరిగొచ్చిన తర్వాత ఆ ప్రభావం పూర్తిగా ఉండదు కాబట్టి దానికి తగినట్టు శరీరం సర్దుబాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.వ్యోమగాములకు దృష్టి సమస్యలు కూడా సహజం. అంతరిక్షంలో ఎక్కువరోజులు గడిపి భూమిపైకి వచ్చిన తర్వాత కంటి సమస్యలు ఎదురవుతాయి. ఇవి దీర్ఘకాలికంగా వారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. స్పేస్ ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరో ఓక్యులర్ సిండ్రోమ్ వ్యోమగాముల్ని ఇబ్బంది పెడుతుంది.శారీరక సమస్యలు ఒక ఎత్తు అయితే, మానసిక సమస్యలు మరో ఎత్తు. అంతరిక్షంలో నెలల తరబడి ఒంటరిగా జీవనం సాగించిన వ్యోమగాములు, భూమిపైకి చేరుకోగానే రోజువారీ జీవితాన్ని గడిపేందుకు ఇబ్బంది పడతారు. ఈ సమయంలో వారికి మానసిక వైద్య నిపుణుల మద్దతు, కౌన్సెలింగ్ అవసరం. కుటుంబ సభ్యులు కూడా వారి మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని వారికి సహకరించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తీవ్ర ఒత్తిడి, నిరాశకు వ్యోమగాములు గురవుతారని అంచనా. ఆ ఒత్తిడిని కూడా వారు జయించాల్సి ఉంటుంది.

# అలనాటి అందాల నటుడు, ఎవర్ గ్రీన్ సోగ్గాడు శోభన్ బాబు

కనురెప్ప మరల్చలేని అందం శోభన్ బాబు సొంతం. ఎన్నో మరిచిపోలేని పాత్రలకు జీవం పోసి, తెలుగు వారి గుండెల్లో మహారాజుగా వెలుగొందింది ఆయన రూపం. ఇద్దరు భార్యల మధ్యలో నలిగిపోయే పాత్రలో నటించి మహిళా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన సోగ్గాడు ఆయన. ప్రేమకథలకు రొమాంటిక్ హీరోగా, మాస్, క్లాసికల్ పాత్రలకు నిర్వచనంగా నిలిచారు శోభన్ బాబు. ట్రాయాంగిల్ లవ్ స్టోరీలకు ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన అరుదైన హీరో శోభన్ బాబు. నేడు ఆ అందాల సోగ్గాడి జయంతి. జనవరి14,1937లో కృష్ణా జిల్లా చిన నందిగామలో పుట్టిన శోభన్ బాబు అసలు పేరు ఉప్పు శోభనా చలపతి రావు. సామాన్య రైతుల కుటుంబంలో జన్మించిన ఈయన హైస్కూల్లో చదివిన రోజుల్లోనే నాటకాలపై ఆసక్తిని పెంచుకున్నారు. మద్రాసు లా కోర్సులో చేరినప్పటికీ నటన పైన ఆసక్తితో సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఉదయం కాలేజీకి వెళ్ళి, మధ్యాహ్నం నుండి స్టూడియోల వెంట తిరిగే వారు.. అప్పుడే తన పేరును శోభన్ బాబుగా మార్చుకున్నారు.1959లో శోభన్ బాబు తన మొదటి సినిమా.. 'దైవబలం' చేశారు. ఎన్టీయార్ తో కలిసి చేసిన ఈ సినిమా విజయవంతం కాలేదు. దాని తర్వాత నెక్స్ ఏడాదే భక్త శబరి చిత్రంలో మునికుమారుడుగా నటించారు. ఆ సినిమా సక్సెస్ కావడంతో .. సినీ పరిశ్రమకు, తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు శోభన్ బాబు. తర్వాత వచ్చిన చిన్న చిన్న అవకాశాలను సైతం సద్వినియోగం చేసుకుంటూ తెలుగు టాప్ హీరోల్లో ఒకరిగా నిలిచారు. నర్తనశాల, వీరాభిమన్యు, బంగారు పంజరం, మనుషులు మారాలి, దేవాలయం, సంపూర్ణ రామాయణం, బుద్ధిమంతుడు సినిమాలు శోభన్ బాబుకు మంచి పేరును తెచ్చిపెట్టాయి. దేవత, పండంటి కాపురం, కార్తీక దీపం సినిమాలతో శోభన్ బాబు మహిళా ప్రేక్షకులకు ఆరాధ్య కథానాయకుడుగా మారిపోయారు. హీరోగానే కెరీర్ ముగించిన శోభన్ బాబునటభూషణ, సోగ్గాడు, ఆంధ్రా అందగాడు బిరుదులను సొంతం చేసుకున్న శోభన్ బాబు సినీ ఫీల్డ్ లోనూ వెరీ హంబుల్ మ్యాన్ అనే పేరును తెచ్చుకున్నారు. ఎప్పుడూ ఎటువంటి కాంట్రవర్సీలకు పోకుండా?.అందరితోనూ కలిసిపోయే ఆయన సినిమాలకు దూరం అయిన తర్వాత మాత్రం ఎవరికీ కనిపించకుండా? కుటుంబానికే పరిమితమయ్యారు. హీరోగానే తన కెరీర్ ముగించారు. సహాయక పాత్రల జోలికి పోలేదు. సినీ జీవితానికి స్వస్తి చెప్పిన తర్వాత శోభన్ బాబు శేష జీవితాన్ని అందరికీ దూరంగా మద్రాసులో తన సొంత ఇంటిలోనే గడిపారు. మార్చి 20, 2008న కన్నుమూశారు. శోభన్ బాబు మనిషిగా మరణించినా.. నటుడిగా.. ఉత్తమ వ్యక్తిగా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఇప్పటికీ ఎవర్ గ్రీన్ సోగ్గాడిగానే నిలిచి ఉన్నారు.

పెండ్యాల రామ్ కుమార్,
మంథని



నేడు ఆయన వర్ధంతి

# కెనెడా సర్కార్‌లో ఇద్దరు ఇండియన్స్

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:**

అందమైన, ధనిక దేశం కెనడా. ఈ దేశానికి భారతీయులు విద్య, ఉద్యోగాల కోసం వెళ్తున్నారు. ఇక కెనడా జనాభాలో 6 శాతం సిక్కులు ఉన్నారు. ఆ దేశ ఎన్నికల్లో వీరి పాత్ర చాలా కీలకం. అయితే రెండేళ్ల క్రితం వరకు భారత్?కెనడా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పెట్టుబడులు, దౌత్యపరమైన సంబంధాలు బలంగా ఉండేవి. అయితే ఆ దేవంలో నిజ్జర్ అనే వేర్పాటువాది హత్యకు గురయ్యాడు. దీనికి భారతీ దౌత్య వేత్తలే కారణమని అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. విచారణ జరిపేందుకు సిద్ధమయ్యారు. దీంతో అప్రమత్తమైన భారత్.. దౌత్యాధికారులను వెనక్కి రప్పించింది. ఆ తర్వాత ట్రూడో కూడా విశ్వాసం కోల్పోయారు. దీంతో నూతన ప్రధానిని ఎన్నుకోవాల్సిన అవసరం ఏర్పడిరది. మార్క్ కార్నీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కార్నీ కేబినెట్‌లో ఇద్దరు భారత సంతతి మహిళలు, అనితా ఆనంద్ మరియు కమల్ ఖేరా, మంత్రులుగా చోటు దక్కించుకున్నారు. ఈ క్యాబినెట్ మార్చి 14న ఒట్టావాలోని రిడో హాల్‌లో గవర్నర్ జనరల్ మేరీ సైమన్ అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అధికారికంగా ప్రారంభమైందిఅనితా ఆనంద్ (58): ఆమె నావీన్యత, విజ్ఞానం మరియు పరిశ్రమల మంత్రిగా నియమితులయ్యారు. ఆమె 2019లో ఓక్‌విల్లె నుండి మొదటిసారి ఎంపీగా ఎన్నికై, గతంలో ట్రెజరీ బోర్డు అధ్యక్షురాలు, జాతీయ రక్షణ మంత్రి, మరియు పబ్లిక్ సర్వీసెస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్ మంత్రిగా





పనిచేశారు. నోవా స్కోటియాలో జన్మించిన ఆమె, టొరంటో విశ్వవిద్యాలయంలో చట్ట ఆచార్యురాలిగా పనిచేసిన న్యాయవాది మరియు పరిశోధకురాలు.కమల్ ఖేరా(36): ఆమె ఆరోగ్య మంత్రిగా నియమితులయ్యారు. ఢల్లీలో జన్మించిన కమల్, చిన్నతనంలో కెనడాకు వలస వచ్చి, 2015లో బ్రాంప్టన్ వెస్ట్ నుండి ఎంపీగా ఎన్నికైంది. ఆమె కెనడా పార్లమెంట్‌లో ఎన్నికైన అతి పిన్న వయస్కురాలైన మహిళల్లో ఒకరు. రిజిస్టర్డ్ నర్సుగా పనిచేసిన ఆమె, కోవిడ్?19 మొదటి వేవ్ సమయంలో బ్రాంప్టన్‌లోని ఆరోగ్య సంస్థల్లో స్వచ్ఛందంగా సేవలందించారు. గతంలో ఆమె సీనియర్స్ మంత్రిగా, అంతర్జాతీయ అభివృద్ధి, జాతీయ ఆదాయ శాఖలలో పార్లమెంటరీ సెక్రటరీగా పనిచేశారు.కార్నీ యొక్క క్యాబినెట్‌లో 13 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు, ఇది గత ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో యొక్క 37 మంది సభ్యుల బృందం కంటే చిన్నది. 'మేము ఈ క్షణానికి సరిపడే చిన్న, దృష్టి కేంద్రీకరించిన, అనుభవజ్ఞులైన బృందాన్ని రూపొందించాము' అని కార్నీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇద్దరు భారత సంతతి మంత్రులు గత ట్రూడో క్యాబినెట్ నుంచి తమ పదవులను కొనసాగిస్తున్నప్పటికీ, వేర్వేరు శాఖలకు మారారు.

# సాయం చేయడం ఆదృష్టం !

ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

# ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి



పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యావసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్ధగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి.

తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి.

అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

ప్రభాత సూర్యుడు
20.03.2025 గురువారం
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# రేపటి నుంచి టెన్త్ ఎగ్జామ్స్

**ఒక నిమిషం నిబంధన సడలింపు**

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:



తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్ఎస్సీ`2025 వార్షిక పరీక్షలను 21.03.2025 నుంచి 04.04.2025 వరకు రాష్ట్రవ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్ష డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహిస్తారు. జీ. ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ కోర్సు) సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు. ప. సైన్స్ సబ్జెక్టు విషయంలో రెండు భాగాలు ఉంటాయి. అంటే పార్ట్`ఏ ఫిజికల్ సైన్స్, పార్ట్`ఏఏ బయోలాజికల్ సైన్స్. వీటిని ఉదయం 9.30 నుండి ఉదయం 11.00 వరకు రెండు వేర్వేరు రోజులలో నిర్వహిస్తారు.

**2650 పరీక్షా కేంద్రాలు**

ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 11,547 పాఠశాలల నుంచి మొత్తం 5,09,403 మంది (బాలురు: 2,58,895, బాలికలు: 2,50,508) విద్యార్థులు నమోదు చేసుకున్నారు. మొత్తం 2650 పరీక్షా కేంద్రాలకు 2650 చీఫ్ సూపరింటెండెంట్లు, 2650 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 28,100 ఇన్విజిలేటర్లను నియమించారు.రాష్ట్రంలోని సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా పాఠశాలలకు హాల్ టిక్కెట్లను ఇప్పటికే పంపారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుంచి పొందవచ్చు. లేదా హాల్ టిక్కెట్లను లిలిలి.పబవ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చు.హైదరాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయంలో (ఫోన్ నంబర్: 040`23230942), అన్ని జిల్లా విద్యా కార్యాలయాలలో ఏవైనా ఫిర్యాదులు ఉంటే వెంటనే పరిష్కరించడానికి 24/7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులను ఉదయం 09.35 గంటల వరకు (అంటే 5 నిమిషాల గ్రేస్ పీరియడ్) పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. వాతావరణం, ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ఉదయం 08.30 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి ఏర్పాట్లు చేసుకోవాలి.

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్**

అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒకటి లేదా రెండు రోజుల ముందు పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలి. తద్వారా పరీక్ష రోజున పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవచ్చు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి తెలంగాణ హైదరాబాద్‌లోని పాఠశాల విద్య డైరెక్టర్, సీనియర్ అధికారులను జిల్లా స్థాయి పరిశీలకులుగా నియమించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎగ్జామ్ జరిగే సమయంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేస్తారు. పరీక్షల పర్యవేక్షణను అరికట్టడానికి 144 ఫ్లయింగ్, స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేస్తారు. సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారులు సమస్యాత్మక కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటు చేస్తారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ప్రతి పరీక్షా కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ రూమ్ లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

**ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ నిషేధం**

పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను నిషేధించారు. పరీక్షా రాసే విద్యార్థులు, సిబ్బంది పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకెళ్లడం నిషేధం. విధుల్లో పాల్గొనే సిబ్బంది తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డులు ధరించాలి. బయటి వ్యక్తులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించడానికి అనుమతి లేదు. అభ్యర్థులు తమతో పాటు ఈ క్రింది వస్తువులను పరీక్షా హాలులోకి తీసుకెళ్లడానికి అనుమతిస్తారు. జీ. హాల్ టికెట్ ప. పరీక్ష ప్యాడ్ ఇ. పెన్, పెన్సిల్, స్కేల్, షార్పెనర్, ఎరేజర్, జామెట్రిక్ పరికరాలు. అభ్యర్థుల ఓఎంఆర్ వివరాలను ముందుగా ధ్రువీకరించాలి.ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే విద్యార్థులు ప్రశ్నపత్రంలోని పార్ట్`ఎలోని ప్రతి పేజీలో వారి హాల్ టికెట్ నెంబర్ రాయాలి. ఆన్సర్ బుక్‌లెట్ పై అభ్యర్థి తన హాల్ టికెట్ నంబర్ లేదా పేరును రాయకూడదు. తన సంతకం లేదా ఏదైనా గుర్తును సమాధాన బుక్‌లెట్, పార్ట్`బి (బిట్ పేపర్), గ్రాఫ్, మ్యాప్‌లోని ఏ భాగంలోనైనా రాయకూడదు. అభ్యర్థులు ాఓఖీ షీట్‌లోని సమాధాన బుక్‌లెట్ సీరియల్ నంబర్‌ను సూచించిన పెట్టె, పార్ట్`బి (బిట్ పేపర్), గ్రాఫ్ మరియు మ్యాప్‌లో వ్రాయాలి. పరీక్ష సమయంలో ఎవరైనా అభ్యర్థి కాపీయింగ్/మాస్ కాపీయింగ్‌లో దొరికితే వారిని డిబార్ చేస్తారు. తదుపరి పరీక్షలకు అనుమతించరు. పరీక్షా విధుల్లో పాల్గొన్న ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టం నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారు. సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి, తహశీల్దార్, మండల విద్యాశాఖాధికారి ఫోన్ నంబర్లను పరీక్షా కేంద్రంలోని ప్రదేశాలలో ప్రదర్శించాలి.

# ఇక 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్

నల్గొండ, ప్రభాతసూర్యుడు:




తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖ సేవలను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ప్రజలకు వేగవంతమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ తో పాటు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నూతన విధానాన్ని అమలు చేస్తామన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న స్థలాల్లో గజం రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. భూముల క్రమబద్ధీకరకు ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయాలని నిర్ణయించామన్నారు.ప్రస్తుతం ఒక్క డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు దాదాపూగా 45 నిమిషాల నుంచి గంట సమయం పడుతోంది. ఆ సమయాన్ని తగ్గించేందుకు రిజిస్ట్రేషన్ శాఖ స్లాట్ విధానం అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం అమలుల్లోకి వస్తే 15 నిముషాల్లోనే ఒక్కో రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా కొన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడిరచారు. ఈ విధానంతో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు గంటల తరబడి నిరీక్షించే అవకాశం ఉండదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, చాట్ బాట్ సేవల? వినియోగించుకుని రిజిస్ట్రేషన్ శాఖను సాంకేతికంగా మార్చాలని మంత్రి పొంగులేటి సూచించారు.నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా సబ్ రిజిస్ట్రార్‌లు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. భూభారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేసి నిషేధిత ఆస్తుల వివరాలను పొందుపరచి, రెవెన్యూశాఖకు అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని నిషేధిత జాబితాలోని గజం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నిషేధిత జాబితా ఆస్తులలో గజం స్థలం రిజిస్ట్రేషన్ చేసినా క్షణాల్లోనే తన ఆఫీసుతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సమాచారం కనిపించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. భూముల క్రమబద్ధీకరణపై రిజిస్ట్రార్‌లు ప్రతి రోజు సమీక్షించాలని ఏవైనా సమస్యలుంటే పై అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో పెండిరగ్‌లో పెట్టకూడదని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని నిబంధనలకు తగిన విధంగా ముందుకెళ్లాలని సూచించారు.



## అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే బడ్జెట్

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ... మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసనీయం. సవాళ్ళపై స్వారీ చేస్తూనే... రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క, . శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు కి అభినందనలని అన్నారు.



## సంక్షేమం అభివృద్ధి సమతూకంగా రాష్ట్ర బడ్జెట్

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లలా రాష్ట్ర బడ్జెట్ ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ ఉంది. ఇది సామాన్యుల బడ్జెట్. అన్ని రంగాలకు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు.తెలంగాణ 2025`26 రాష్ట్ర బడ్జెట్ అన్నివర్గాల సమున్నతికి అద్దం పట్టేవిధంగా ఉంది. విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక, మహిళా, రైతుల విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వం కేటాయించిన నిధులు రానున్న కాలంలో ఉత్తమ ఫలితాలను ఇవ్వనున్నాయి. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలలో ప్రధానమైన ఆరు గ్యారంటీలకు నిధులు ఇవ్వడం అభినందనీయం. ఇవేగాక వివిధ సందర్భాలలో ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధుల రూపు కల్పించి చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం ప్రశంసనీయం అభివృద్ధి పథకాలను ప్రజా సంక్షేమాన్ని సమతూకంగా పాటిస్తూ దాదాపు 3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం సఫలమైంది.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు దళిత , బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోగతికి మార్గదర్శనం చేసే ఈ బడ్జెట్‌ను శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కాంగ్రెస్ నిబద్ధతను ప్రస్ఫుటిస్తుంది. ఈ తెలంగాణ బడ్జెట్ ప్రస్తుత, భవిష్యత్ తరాల ప్రగతికి ఉజ్వల బాట వేస్తుందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు

**ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:



శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. వర్షాలు సమృద్ధిగా పడ్డాయి నీళ్లు ఉన్నయి ఎండల వల్ల పంటలు ఎండుతున్నయి అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గు చేటు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులు నింపారు. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయి. మార్చి లోనే ఇలా ఉంటే ఏప్రిల్ మే లో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయడు 10వేల క్యూసెక్కుల నీళ్లు ఎత్తుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు వచ్చింది. హైదరాబాద్ లో వాటర్ ట్యాంకర్లు పెరిగాయి. కేసీఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించారు. కేసీఆర్ మీద కోపంతో ఆ నీళ్లు వాడుకోకపోవడం కరెక్ట్ కాదు. ఇప్పటికైనా ఉన్న నీటి వనరులు వాడుకొని రైతులకు నీళ్లు ఇవ్వాలి. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు.

## సన్న వడ్లకు రూ.500 బోనస్

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

రాష్ట్ర రైతులనుండి కొనుగోలు చేసే సన్న ధాన్యానికి ప్రతి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున అదనపు ప్రోత్సాహాన్ని (బోనస్) చెల్లిస్తున్నాం. దీని వల్ల రాష్ట్రంలో సన్న రకాల వరిసాగు గణనీయంగా పెరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం పాడవకుండా, పండిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో ఎటువంటి నష్టం జరుగకుండా, గంట గంటకూ వాతావరణ సూచనలను అటు రైతులకు, ఇటు కొనుగోలు కేంద్రాలకు తెలియజేస్తున్నాం. అధునాతన డ్రైయర్లు, ధాన్యం క్లీనర్లు, తగినన్ని టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. 2024`25 ఖరీఫ్ సీజన్ లో పది లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ఎనభై నాలుగు (10,35,484) మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, పన్నెండు వేల ఐదు వందల పదకొండు కోట్ల డెబ్బై ఆరు లక్షల రూపాయలు (12,511.76 కోట్లు) వారి ఖాతాలలో జమ చేయడమైనది. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా చేపట్టాలన్న ప్రభుత్వ లక్ష్యంతో, ప్రోత్సాహక సబ్సిడీని అందిస్తున్నాం. వ్యవసాయ శాఖకు ఈ బడ్జెట్ లో 24,439 కోట్లు కేటాయించామన్నారు.

## బడ్జెట్ ప్రసంగమా ? రాజకీయ ప్రసంగమా?

- అసెంబ్లీ సాక్షిగా అబద్దాల చిట్టా చదివారు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వికాసాన్ని 15 నెలల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం చేశారు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:



దక్షతతో, బాధ్యతగా హామీలు ఇచ్చాం, నెరవేర్చడం మాకు కష్టం కాదు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఒక్క ఏడాది నోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నది మూడో బడ్జెట్. అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.రెండేళ్ల పాలన పూర్తి కాకముందే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు .. 2050 తెలంగాణ రైజింగ్ ప్రణాళిక తయారు చేస్తున్నాం అని చెప్పడం హాస్యాస్పదం కేసీఆర్ గారి నాయకత్వంలో పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుతో పాలన వికేంద్రీకరించబడిరది పదేళ్ల కేసీఆర్ పాలనలో విధ్వంసం మూలంగానే తెలంగాణ తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్‌గా నిలిచిందా ? విద్యారంగం, వైద్యరంగంలో మార్పులు, ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి సదుపాయం మూలంగా పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచింది వాస్తవం కాదా ? పదేళ్లలో పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టి చోద్యం చూస్తున్నది కాంగ్రెస్. అద్భుతమైన మిషన్ భగీరథ పథకం అమలై ప్రజలు బిందెలు పట్టుకుని వెళ్లే పరిస్థితి లేకుండా మార్చిన తెలంగాణలో మళ్లీ నీటి ఎద్దడితో బిందెలు పట్టుకుని వెళ్లే మంచినీటి కటకట దుస్థితి తెచ్చింది కాంగ్రెస్. పల్లెప్రగతితో పల్లెలు, పట్టణ ప్రగతితో కళకళలాడిన పల్లెలు, పట్టణాలు నేడు పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నాయి. హరితహారం మొక్కలు నీళ్లు పోసే దిక్కు లేక ఎండిపోతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ఫ్యూ పరిస్థితి తీసుకువచ్చిందని అన్నారు.

పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ, ఆశాలు, ప్రభుత్వ ఉద్యోగుల వరకు అన్ని వర్గాలను ఆశల పల్లకిలో ఊరేగించి అధఃపాతాళానికి విసిరేసింది కాంగ్రెసని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అని రైతులకు ఆశ చూపి మోసం చేశారు. ఎకరాకు ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా అని చెప్పి 15 నెలల పాలనలో రెండు సార్లు ఎగ్గొట్టి రూ.12 వేలకు కుదించి కూడా కనీసం మూడు ఎకరాలు ఉన్న రైతులకు ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు మొదలే పెట్టలేదు ..దానిని అమలు చేస్తున్నాం అని పచ్చి అబద్దాలు చెప్తున్నారు. కౌలు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని చెప్పి దాని ఊసెత్తడం లేదు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ బోగస్ అని తేలిపోయింది .. అసలు రాష్ట్రంలో పంటల కొనుగోలు అన్నదే ప్రహసనంగా మారింది. కాంగ్రెస్ 15 నెలల పాలన పాపం ఫలితంగా 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విద్యారంగంలో కాంగ్రెస్ 15 నెలల పాలన విధ్వంసం రేపింది .. గురుకుల పాఠశాలలలో 50 మందికి పైగా విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కేసీఆర్ పాలనలో పూర్తయిన పరీక్షల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందించి మేమే ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో వెలుగులు మాయమై చీకట్లు అలుముకున్నాయి. కేవలం 15 నెలలలో రూ.లక్ష 58 వేల కోట్లు అప్పులు చేసి ఒక్క పథకం అమలు చేయలేదు ..ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. బడ్జెట్ ప్రసంగం నిండా అన్నీ అబద్దాలే వండి వార్చారు. ధ్వంసం, విధ్వంసమే కాంగ్రెస్ రచన .. నవ నిర్మాణాన్ని నరనరాన నింపుకుని పనిచేసిన కేసీఆర్ సర్కార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు.

## సునీతా విలియమ్స్ క్షేమంగా రాక

- ఆనంద్ మహీంద్రా హర్షం
- జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న పారిశ్రామిక దిగ్గజం

ముంబై, ప్రభాతసూర్యుడు:



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 9 నెలలు చిక్కుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ సురక్షితంగా భూమికి తిరిగి రావడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా హర్షం వ్యక్తంచేస్తూ, ఆమెకు స్వాగతం పలికారు. ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయినా కూడా సునీత ఇన్ని రోజులు ఎంతో ధైర్యంగా ఉన్నారని.. తిరిగి భూమికి చేరుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం ఆమెతో జరిగిన ఓ సరదా సంఘటనను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. రెండేళ్ల క్రితం వాషింగ్టన్‌లో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, థర్డ్‌ఐటెక్ సహవ్యవస్థాపకురాలు బ్రిందా కపూర్ లతో పాటు భారత సంతతి అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను తాను కలిసినట్లు పేర్కొంటూ అప్పటి పోస్ట్‌ను షేర్ చేశారు. అందులో 'టెక్నాలజీ సంస్థల సమావేశం ముగిసిన తర్వాత లంచ్ మీటింగ్‌కు మాకోసం ఏర్పాటుచేసిన బస్సును ముకేశ్ అంబానీ, బ్రిందా కపూర్, నేను మిస్ అయ్యాం. దీంతో ఉబర్ క్యాబ్‌లో వెళ్దామని.. కారు కోసం వేచి చూస్తున్న సమయంలో సునీతా విలియమ్స్ కనిపించారు. ఆమెతో సెల్ఫీ తీసుకొని.. ఉబర్‌కు బదులుగా స్పేస్ షటిల్‌లో మమ్మల్ని తీసుకెళ్లగలరా? అని అడిగాం. ఇలాంటి క్షణాన్నే వాషింగ్టన్ మూమెంట్ అని పిలుస్తారేమో' అని ఆయన రాసుకొచ్చారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్న సునీత బుచ్ విల్మోర్ స్పేస్ క్యాప్సూల్లో తలెత్తిన లీకేజీ సమస్య వల్ల తొమ్మిది నెలల పాటు రోదసిలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్'లో వీరితోపాటు మరో ఇద్దరు వ్యోమగాములు బుధవారం తెల్లవారుజామున సురక్షితంగా సముద్ర జలాల్లో దిగారు. వారు క్షేమంగా భూమిని చేరుకోవడంతో ప్రపంచ దేశాలు ఆనందం వ్యక్తంచేశాయి.



# బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**సీఎం రేవంత్ రెడ్డి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎటునాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. రఘు**

**ఏటూరునాగారం, ప్రభాత సూర్యుడు :**
బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదంతో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రివర్యులు సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. తెలంగాణలో బీసీల రిజర్వేషన్ పెంచుతామని హామీ ఇచ్చి హామీ నెరవేర్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు మాట్లాడుతూ బీసీ బిల్లు ఆమోదం పొందినందుకు సంతోషాన్ని వ్యక్తం చేసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచినందుకు కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు ఈ బిల్లు పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ ద్వారా ఆమోదం పొందేలా చేసి వారి యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# మల్లు స్వరాజ్యం కు ఘన నివాళులు

**మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు.**

**చిలుకూరు, ప్రభాత సూర్యుడు:**
చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగటి రాములు మాట్లాడుతూ భూమి ,బుక్తి ,విముక్తి కోసం 16 సంవత్సరాల వయసులోనే రజాకారుల పై తిరుగుబాటు చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నారసానీ వెంకటేశ్వర్లు, వీర మల్లయ్య, తురక నాగేశ్వరరావు, కిరణ్ ,నాగయ్య, ఎగ్గడి లింగయ్య ,సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి

**చిలుకూరు, ప్రభాత సూర్యుడు:**
మండల కేంద్రం నుండి కట్టకొమ్ము గూడెం వెళ్లేందుకు సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ మార్గం మొత్తం పంచాయతీరాజ్ వారి ఆధ్వర్యంలో ఉంటుంది. ఈ రహదారి వెంట అధికంగా రాకపోగాలు సాగిస్తుండటంతో రోడ్డు పూర్తిగా గుంటలమయంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే నరకయాతనగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. ఈ విషయంపై పి ఆర్ ఏ ఈ నీ వివరణ కోరగా ఈ సమస్య తన దృష్టికి రాలేదని తక్షణమే క్షేత్ర స్థాయిలో పరిశీలించి రహదారికి మరమ్మతులు చేస్తానని అన్నారు.

# గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు..?

**హైదరాబాద్,ప్రభాతసూర్యుడు:**
హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జీని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి వీలుగా, ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండేలా రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైపోయిన రహదారుల మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

- సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
- సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు :**
ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాల్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి.. ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు.. ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటుంబానికి ఏం కావాలి అని ఉండదు‘ అని సీఎం రేవంత్ అన్నారు.



# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**92వేల మార్క్‌కు చేసుకున్న తులం బంగారం**

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:**
దేశీయంగా బంగారం ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా దేశ రాజధాని దిల్లీలో రూ.92 వేల మార్కుకు చేరువైంది. 10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం రూ.700 పెరిగి రూ.91, 950కి చేరినట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు పేర్కొంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.91,150 పలుకుతోందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. దిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ .91,250గా ఉండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.91,500 పలుకుతోంది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి బంగారం పెట్టుబడులపై మొగ్గు చూపుతున్నారని అబన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

# పేదలవి కాదు..పెద్దల ఇళ్లు కూల్చండి

**హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం**

**హైదరాబాద్,ప్రభాతసూర్యుడు:**
హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.



# పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

**బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,ప్రభాతసూర్యుడు:**
అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు‘ అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# మలుపులు తిరుగుతున్న రన్యా రావు కేసు

**బెంగళూరు, ప్రభాతసూర్యుడు:**
బెంగళూరు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావుకు కష్టాలు రెట్టింపయ్యాయి.రన్యారావు.. అమ్మాయి బాగుందని..ముచ్చటపడేరు. ఖతర్నాక్ లేడీ. అమ్మాయి హీరోయిన్ కదాఅని జాలిపడేరు.. .పక్కా ఫోర్ట్వంటీ. ఇప్పుడీ బంగారు తల్లి పేరు దేశం మొత్తం మార్మోగుతోంది. గోల్డ్ స్మగ్లింగ్ స్కూల్‌లో కొత్త పాఠాలు నేర్చుకుని.. కిలోల లెక్కన బంగారాన్ని చాలా పకడ్బందీగా.. పద్ధతిగా తరలిస్తూ కోట్లు వెనకేసుకుని కూర్చుంది. దొంగ బంగారాన్ని దొర వేషంలో దొంగచాటుగా చేరవేయడంలో ఎన్ని డిగ్రీ పట్టాలు తీసుకుందో కానీ.. కాళ్ల పట్టీల దగ్గర నుంచి నుదుటి పాపటి దాకా పసిడిని ఒడిసి పట్టిదంంటే తస్సాదియ్యా మానవుడి కంటికి కనిపించదు. ఏఐ టెక్నాలజీ కెమెరాకు చిక్కదు. రన్యా రావు బెయిల్ పిటిషన్‌పై విచారణను బెంగళూరు కోర్టు వాయిదా వేసింది. రన్యా రావుతో పెళ్లి విషయంపై ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టుకు సంచలన విషయాలు వెల్లడిరచారు. రన్యతో తనకు గత నవంబరులో పెళ్లి జరిగిందని , కాని డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని కోర్టుకు తెలిపారు. కాకపోతే తాము అధికారికంగా విడిపోలేదని, కొన్ని కారణాల వల్ల వేరుగా ఉంటున్నామని చెప్పారు.బంగారం స్మగ్లింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు



వెలుగు లోకి వచ్చాయి. బెంగళూరు మాత్రమే కాకుండా గోవా , ముంబై నుంచి కూడా రన్యా రావు దుబాయ్‌కు వెళ్లినట్టు ఆఖీఎ అధికారులు వెల్లడిరచారు. హవాలా మార్గంలో డబ్బులతో బంగారం స్మగ్లింగ్ జరుగుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. 45 సార్లు దుబాయ్‌కు ఉదయం వెళ్లిన రన్యా సాయంత్రానికి తిరిగి వచ్చినట్టు తెలిపారు. గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యా రావు భర్త జతిన్‌పై ఈనెల 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కర్నాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే జతిన్‌కు వ్యతిరేంగా పిటిషన్ వేస్తామని ఆఖీఎ అధికారులు వెల్లడిరచారు. గత నవంబర్‌లో బెంగళూరులోని హోటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య` జతిన్ వివాహం జరిగింది. . ఈ సింగారమ్మ గోల్డ్ దెబ్బకు ఇప్పుడు కర్నాటక రాజకీయ కూసాలు కదిలిపోతున్నాయి. అసలే కన్నడ పాలిటిక్స్ ఎంత ఇంపుగా ఉంటాయో అందరికి తెలుసు. ఎక్కడ ఏ దగుల్బాజీ దందా జరిగినా.. దానికి అక్కడి పాలిటిక్స్‌కు లింకయి సింకై.. రచ్చ రచ్చ చేస్తుంటాయి. ఇప్పుడదే జరుగుతోందక్కడ. పోనీ అక్కడ దాకా ఆగిందా అంటే.. ఐపీఎస్ ఆఫీసర్ల దాకా పాకింది. ప్రొటోకాల్ రగడ అంటుకుంది. పోనీ అంతటితో ఆగిందా అనుకుంటే..చివరకు మన టాలీవుడ్ కొంపకూ నిప్పు అంటుకుంది. తరుణ్ రాజ్ కొండూరు అట. పాపం ఈ పిలకాయ పరిచయం అనే సినిమాతో టాలీవుడ్ జనాలకు పరిచయం అయ్యాడు. తర్వాత పత్తాలేకుండా పోయాడు. చివరికి రన్యారావు పణ్యమా అని ఈ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో తేలాడు.పసిడి దందాలో ఈ పిలకాయకీ ఘనమైన వాటానే ఇచ్చింది రన్యా మేడమ్. తురుణ్‌కు విరాట్ అని ఇంకో పేరు కూడా ఉంది. రన్యారావుతో 2019నుంచి తరుణ్‌రాజ్‌కు పరిచయం ఉన్నట్లు డీఆర్ఐ విచారణలో తేలింది. అప్పట్నుంచి క్రమ క్రమంగా రన్యారావుతో క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగిస్తూ, అవి కాస్తా అక్రమాలకు దారి తీసేంతగా వారి మధ్య బంధం బలపడిరదట. అదెలాగో చెప్పే ముందు మనం రన్యారావు తన స్టేట్‌మెంట్‌లో ఎన్ని సుద్ధ పూస కబుర్లు చెప్పిందో ఇక్కడ నోట్ చేయాల్సిన అవసరం ఉంది. నేను చాలా అమాయకురాలిని. ఫస్ట్ టైమ్ గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్నాను. గతంలో ఎన్నడూ ఇలాంటి దొంగపని చేయలేదు. యూట్యూబ్‌లో గోల్డ్ స్మగ్లింగ్ ఎలా చేయాలో నేర్చుకున్నాను. దాని ప్రకారమే బంగారం తరలించే పనికి ఒప్పుకున్నాను. అంతే తప్ప నాకెలాంటి పాపం తెలియదు. నేను చాలా మంచిదాన్ని అంటూ ఓ స్టేట్‌మెంట్ పోలీసులకు ఇచ్చింది. ఇంకో స్టేట్‌మెంట్‌లో ఎవడో తనను బ్లాక్‌మెయిల్ చేశాడని, బంగారం తరలిచ్చేలా తనపై ఒత్తిడి చేశాడని, అందుకే తానిలా చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది.రావుపై బీజేపీ ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె తన శరీరంలోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచి స్మగ్లింగ్ చేసిందన్నారు. ‘‘మంత్రులకు ఈ కేసుతో సంబంధం ఉంది. సెక్యూరిటీని దుర్వినియోగం చేశారు. శరీరం లోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచారు. కేంద్రం ఎవరిని కాపాడే ప్రయత్నం చేయలేదు. కస్టమ్స్ అధికారుల ప్రమేయం ఉంటే కచ్చితంగా వాళ్లపై కూడా చర్యలు ఉంటాయి’’ బసన్నగౌడ పాటిల్ వ్యాఖ్యానించారు.

20.03.2025 గురువారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!



ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తెలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల్ నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారం తోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. ధనశ్రీతో దిగిన ఫోటోలను చాహల్ ఇటీవల డిలీట్ చేయగా, ధనశ్రీ వర్మ మాత్రం కొన్ని ఫోటోలను తన సోషల్ ఖాతాల్లో ఉంచింది. వీరు విడాకుల కోసం అప్లై చేసుకున్నారని, త్వరలోనే ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మేగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.



# ఐపీఎల్లో అంపైర్ గా తన్మయ్ శ్రీవాస్తవ

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ.. సహచరుడు త్వరలో జరిగే ఐపీఎల్లో అంపైర్ గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. నిజానికి 2008 అండర్-19 వన్డే ప్రపంచకప్ సాధనలో తను కీలకపాత్ర కూడా పోషించాడు. అతను మరెవరో కాదు.. తన్మయ్ శ్రీవాస్తవ. కోహ్లితోపాటే అండర్-19 ప్రపంచకప్ ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత ఐపీఎల్లోకి అడుగు పెట్టాడు. కింగ్స్ లెవన్ పంజాబ్ (పంజాబ్ కింగ్స్), డెక్కన్ చార్జర్స్, కోచీ టస్కర్స్ కేరళ తరపున ప్రాతినిథ్యం వహించాడు. అయితే మెగాటోర్నీలో విఫలం కావడంతో తను మళ్లీ ఈ వైపుకు రాలేదు. అయితే డొమెస్టిక్ క్రికెట్లో యూపీ తరపున 90 మ్యాచ్ లు ఆడి, 4900కిపైగా పరుగులు సాధించాడు. ఇక తాజాగా ఐపీఎల్లో అంపైర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. తన్మయ్ అంపైర్ గా ఎంపికైన విషయాన్ని యూపీ క్రికెట్ సంఘం అధికారికంగా వెల్లడిరచింది. సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. నిజమైన, అంకితభావం గల క్రికెటర్ ఫీల్డును వదలడని, ఒక మార్గం కాకుంటే మరో మార్గం ద్వారా ఆటలోనే ఉంటాడని తన్మయ్ గురించి ప్రశంసిస్తూ యూపీసీఏ ట్వీట్ చేసింది. ఇక అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో తన్మయ్ హీరోలా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ మ్యాచ్ లో వన్ డౌన్ లో బ్యాటింగ్ కు దిగి 46 పరుగులు చేశాడు. దీంతో భారత్ 159 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత బౌలర్లు సత్తా చాటారు. వర్షం కారణంగా కుదించిన మ్యాచ్ లో ప్రొటీస్ ను 25 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 102 పరుగులకు మాత్రమే పరిమితం చేశారు. దీంతో 12 పరుగులతో భారత్ విజయం సాధించింది. ఆ టోర్నీలో కెప్టెన్ గా వ్యవహరించిన కోహ్లీకి ఎనలేని గుర్తింపు వచ్చింది. దీంతో తను ఐపీఎల్లోకి ఆ తర్వాత భారత జట్టులోకి ఎంపికై, దిగ్గజ ప్లేయర్ గా గుర్తింపు పొందాడు. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 మరో మూడు రోజుల్లో ప్రారంభమవనుంది. తొలి మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో డిఫెండిరగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ .. ఈనెల 22న కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది. తొలి మ్యాచ్ లోనే కోహ్లీ బరిలోకి దిగనుండటం విశేషం. అలాగే అదే రోజు కోల్ కతాలోనే ఐపీఎల్ ఆరంభ వేడుకలు జరగుతాయి. అలాగే ఆ తర్వాతి రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబద్ తో , రాజస్థాన్ రాయల్స్ ఢీకొననుంది. అలాగే అదే రోజు సాయంత్రం జరిగే మ్యాచ్ లో చిరకాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్ తో ముంబై ఇండియన్స్ ఆడనుంది.



# 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్

**కొత్తగా ప్లాన్ చేస్తున్న బీసీసీఐ**

2025 ఐపీఎల్?కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్?కతా బెంగళూరు మ్యాచ్?తో ఈ మెగా లీగ్?కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్?గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్? ఉండనున్నాయి. ఈ ఈవెంట్?లో బాలీవుడ్?కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు.ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్?కు మాత్రమే ఓపెనింగ్? సెర్మనీ ఉంటుంది. కానీ, ఈసారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్? ఉంటుందని తెలిసింది. ఓపెనింగ్ మ్యాచ్?కే కాకుండా ప్రతీ స్టేడియంలో ప్రేక్షకులు ఈ అనుభూతి పొందేందుకే ఈ నిర్ణయ తీసుకోనున్నట్లు సమాచారం. 'మార్చి 22న కోల్?కతా వేదికగా కేకేఆర్ ఆర్సీబీ మ్యాచ్?తో టోర్నీ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?కు ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. ఈ ఈవెంట్?కు బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. ఈసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇచ్చేందుకు ప్రతీ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న అన్ని స్టేడియాల్లో ఈ ఈవెంట్?లు ఉంటాయి. ఇందులో సాంస్కృతిక, కల్చరల్ ఈవెంట్స్ ప్రదర్శన ఉంటుంది ' అని ఈవెంట్ ఆర్గనైజర్ ఒకరు స్టార్?స్పోర్ట్స్?తో చెప్పారు.



# చరిత్ర సృష్టించనున్న హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్!

ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను అరుదైన రికార్డ్ ఊరిస్తోంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ ఆటగాడు సాధించిన ఈ రికార్డ్ ఈ ఇద్దరిలో ఒకరి సొంతమవ్వనుంది. కెప్టెన్లుగా ఈ ఇద్దరిలో ఎవరు టైటిల్ గెలిస్తే వారికి ఈ అరుదైన రికార్డ్ దక్కుతుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా టైటిల్ అందుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2023 సీజన్‌లోనూ గుజరాత్‌ను ఫైనల్ చేర్చిన హార్దిక్ పాండ్యా.. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడిరచలేక తృటిలో టైటిల్ కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ట్రేడిరగ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన అతను.. రోహిత్ శర్మ వారసుడిగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. కానీ ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాడు. అతని సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై.. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మరోవైపు ఢల్లీక్యాపిటల్స్‌తో తన ఐపీఎల్ ప్రయాణం కొనసాగించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును ఫైనల్ చేర్చినా విజేతగా నిలబెట్టలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలంలో కేకేఆర్‌కు వెళ్లిన అతను ఆ జట్టు సారథిగా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను అందుకున్నాడు. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలోకి వచ్చిన అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతనికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. గత 18 సీజన్లలో పంజాబ్ కింగ్స్ 17వ కెప్టెన్‌గా అయ్యర్ గుర్తింపు పొందాడు. హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లో ఎవరు టైటిల్ గెలిచినా.. ఐపీఎల్ చరిత్రలోనే రెండు ఫ్రాంచైజీల తరఫున టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా నిలవనున్నారు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 9 మంది కెప్టెన్లు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడారు. ఇందులో ఆరుగురు భారత ఆటగాళ్లు ఉండగా.. మరో మరో ముగ్గురు ఆస్ట్రేలియా ప్లేయర్లు ఉన్నారు. కానీ ఎవరూ కూడా రెండు జట్ల తరఫున టైటిల్ ముద్దాడలేదు. ఇందులో కేకేఆర్ మాత్రమే ఇద్దరు కెప్టెన్లతో టైటిల్ గెలిచింది. గౌతమ్ గంభీర్, శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఆ జట్టు టైటిల్ అందుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిస్తే ముంబై ఇండియన్స్, సీఎస్‌కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఈ జాబితాలో చేరనున్నాయి. ప్రస్తుతం రెండు జట్ల తరఫున ఫైనల్ ఆడిన తొలి కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. అతను ఢల్లీక్యాపిటల్స్ తరఫున 2020 సీజన్‌లో ఫైనల్ ఆడటంతో పాటు 2024లో కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఇక టైటిల్ అందించిన కెప్టెన్‌ను వదిలేసిన ఫ్రాంచైజీగా కేకేఆర్.. జట్టు నుంచి తప్పకున్న ఆటగాడిగా అయ్యర్ గుర్తింపు పొందారు.

# కోల్‌కతా- లక్నో మ్యాచ్ రీ షెడ్యూల్!



2025 ఐపీఎల్‌కు మరో 3 రోజులే మిగిలి ఉంది. మార్చి 22న ఈ మెగా లీగ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఫుల్ షెడ్యూల్ వచ్చేసింది. అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ నెగ్గడమే లక్ష్యంగా బరిలోకి దిగనున్నాయి. అయితే ఏప్రిల్ 06న కోల్‌కతా నైట్‌రైడర్స్ - లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్‌కు కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. కానీ ఆ మ్యాచ్?ను రీ షెడ్యూల్ చేసే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే? ఏప్రిల్ 06 ఆదివారం రోజున శ్రీ రామ నవమి ఉంది. ఈ పండగ సందర్భంగా ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఊరేగింపులు జరిగే అవకాశం ఉంది. అయితే ఊరేగింపులకు, మ్యాచ్‌కు భద్రత కల్పించడం పోలీసులకు సవాల్‌తో కూడుకున్న పని. అందుకే ఈ మ్యాచ్ నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. భద్రతా కారణాల వల్ల మ్యాచ్‌ను రీ షెడ్యూల్ చేసే ఛాన్స్? ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ విషయంపై క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధ్యక్షుడు స్నేహాశీశ్ గంగూలీ సిటీ పోలీస్‌తో రెండుసార్లు చర్చించారు. కానీ, పోలీసుల నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదని తెలుస్తోంది. 'విభాగాల వారీగా వారికి ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. అందుకే సెక్యూరిటీ కల్పించలేమని చెబుతున్నారు. ఒకవేళ పోలీసుల సెక్యూరిటీ లేకపోతే ఏప్రిల్ 6న మ్యాచ్ కోసం వచ్చే 65 వేల మందికి పైగా వచ్చే ప్రేక్షకులను కంట్రోల్ చేయడం చాలా కష్టమవుతుంది' 'మార్చి 22న ఓపెనింగ్ సెర్మనీని గ్రాండ్‌గా నిర్వహించేందుకు రెడీ అయ్యాం. దాదాపు 35 నిమిషాల పాటు ఈవెంట్స్ ఉండనున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈడెన్ గార్డెన్స్?లో ఓపెనింగ్ సెర్మనీ జరుగుతోంది. ఫస్ట్ మ్యాచ్? చూసేందుకు ఫ్యాన్స్? ఆసక్తి చూపించారు. దీంతో టికెట్లకు బాగా డిమాండ్ ఏర్పడిరది' అని స్నేహాశీశ్ వెల్లడిరచారు. కాగా తొలి మ్యాచ్ డిఫెండిరగ్ ఛాంపియన్ కోల్‌కతా-బెంగళూరు జట్ల మధ్య జరగనుంది.

# పలు స్పాన్సర్ షిప్ లపై బోర్డు చర్చ



**సిగరెట్, క్రిప్టో కరెన్సీల యాడ్స్ నిషేధం?!**

ఐపీఎల్ ప్రారంభం మరో ఐదు రోజుల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 20న బీసీసీఐ అపెక్స్ కమిటీ సమావేశం కానుంది. కోల్ కతాలో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నేపథ్యంలో టోర్నీకి సంబంధించిన చర్చలు జరుపుతారని సమాచారం. ముఖ్యంగా లీగ్ సందర్భంగా సిగరెట్, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన స్పాన్సర్ షిప్ పై చర్చించనట్లు తెలుస్తోంది. ఈనెల 22 నుంచి అధికారికంగా ఐపీఎల్ ప్రారంభమవుతుంది. డిఫెండిరగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్ తో మెగాటోర్నీ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లీగ్ లో వచ్చే కొన్ని యాడ్లపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సిగరెట్ కన్సమ్షన్, మద్యపానం తదితర సరోగేట్ యాడ్లను ప్రసారం చేయకుండా చూడాలని బోర్డును కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ లో మహిళా వన్డే ప్రపంచకప్ కు భారత్ ఆతిథ్యమిస్తోంది. అయితే ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, షెడ్యూలింగ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈకమిటీ ద్వారా మెగా టోర్నీకి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, కార్యాచరణను పూర్తి చేస్తారు. అలాగే ఈ ఏడాది వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టీమిండియా సొంత గడ్డపై ఆడనుంది. ఆ సిరీస్ లకు సంబంధించి వేదికల నిర్ణయం కూడా చర్చకు రానుంది. అలాగే షెడ్యూలింగ్ పై కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. బీసీసీఐ విధించిన పది పాయింట్ల ఫార్ములాలోని కుటుంబ సభ్యులపై ఆంక్షలను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. విదేశీ పర్యటనలకు తమతోపాటు కుటుంబ సభ్యులను తీసుకెళ్తే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. దీనికి లెజెండ్ కెప్టెన్ కపిల్ దేవ్ మద్దతునిచ్చాడు. ఆటగాళ్లకు అటు జట్టుతోపాటు, ఇటు ఫ్యామిలీ కూడా ముఖ్యమేనని తెలిపాడు. రెండు అంశాల మధ్య సమన్వాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తమ రోజుల్లో అటు ఆటతోపాటు ఇటు కుటుంబానికి సమ ప్రాధాన్యం ఇచ్చేవారమని తెలిపాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఘోరంగా ఓడిపోవడంతో ఆటగాళ్లపై కొన్ని ఆంక్షలను బోర్డు విధించింది. 45రోజులకుపైబడి ఉండే విదేశీ పర్యటనలో తమతో కుటుంబ సభ్యులతో గడిపేందుకు గాను కేవలం 2 వారాల వరకు మాత్రమే సమయం ఇచ్చింది. అదే పర్యటన 45 రోజుల లోపు ఉంటే తమ వెంట కుటుంబ సభ్యులను తీసుకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. అలాగే ఆటగాళ్లకు ప్రైవేట్ భద్రత, డొమెస్టిక్ క్రికెట్ ఆడటం, లగేజీ విషయంలో కఠిన నిబంధనలు, అందరూ ఒకే బస్సులో ప్రయాణించడం , తదితర విషయాలపై ఆంక్షలను విధించింది. ఈ ఆంక్షల తర్వాత టీమ్ పనితీరు మెరుగుపడిరది. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది.




## మంచు ఎంటర్ టైన్మెంట్,శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ "దక్ష"

పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, మంచు ఎంటర్ టైన్మెంట్ ,శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఆసక్తికరమైన మెడికల్ సైకలాజికల్ థ్రిల్లర్ "దక్ష" చిత్రంలో ఆయన ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మీ ప్రసన్న, మార్కో స్టార్ సిద్దిక్, సముద్రఖని, విశ్వంత్, చిత్రా శుక్లా, మహేష్, వీరేన్ తంబిదొరై తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## 'L2E: ఎంపురాన్' థియేట్రికల్ ట్రైలర్...

మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమార్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం 'L2E: ఎంపురాన్'. ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న రిలీజ్ అవుతుంది. సినిమా రిలీజ్ కౌంట్ డౌన్ స్టార్ట్ అయినప్పటినుంచి అభిమానులు, ప్రేక్షకులు సినిమాను చూడటానికి ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో ఎదురు చూస్తున్నారు. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళుతూ L2E: ఎంపురాన్ ట్రైలర్‌ను మార్చి 20 మధ్యాహ్నం గం 1.08నిమిషాలకు విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. పృథ్వీరాజ్ సుకుమార్ సృష్టించిన అద్భుతమైన ప్రపంచాన్ని చూడటానికి ప్రేక్షకులు సిద్ధం కావచ్చు. ఐనాక్స్ మెగాప్లెక్స్, ఇనార్బిట్ మాల్, మలాడ్, ముంబై వేదికలుగా మలయాళ చిత్రసీమలోనే కాదు, మలయాళ సినీ ఇండస్ట్రీ చరిత్రలోనే తొలిసారిగా ఐమ్యాక్స్ వెర్షన్‌లో ట్రైలర్‌ను విడుదల చేస్తుండటం విశేషం 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ అయిన లూసిఫర్‌కు ఇది సీక్వెల్. మూడు భాగాలుగా రానున్న ఈ సినిమాకు చెందిన రెండో భాగమే L2E: ఎంపురాన్. మోహన్ లాల్ ఖురేషిఅబ్రామ్ అలియా స్టీఫెన్ నెడుంపల్లిగా మరోసారి మాస్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేదేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఓ 'నెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలను పోషించారు. గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్ ఈ మూవీతో ఇండియన్ సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు.



## వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి

మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.



## స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు. మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. అయితే నిధి అగర్వాల్ తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిరదని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో నిధి ఆ రూమర్స్ ను కొట్టిపారేసింది. ఇప్పుడు మరోసారి నిధి శింబు ప్రేమాయణం గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే టి నగర్‌లోని శింబు ఇంటికి మకాం మార్చినట్టు సమాచారం. ప్రస్తుతం ఇరు కుటుంబాలను ఒప్పించే పనిలో ఉన్నారట. త్వరలోనే వీరి పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. శింబు గతంలో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ తో లవ్ ఎఫర్స్ నడిపిన విషయం తెలిసిందే.. అయితే శింబుని పెళ్లి చేసుకుంటే కెరీర్ క్లోజ్ అవుతుందని కొందరు ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






## 'చౌర్య పాఠం' నుంచి సాంగ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ టెర్రిఫయింగ్ నెంబర్ ఆడ పిశాచం సాంగ్ ని రిలీజ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ ఎనర్జిటిక్ వైబ్ అండ్ బీట్స్ తో క్యాచిగా కంపోజ్ చేశారు. ఆంథోనీ దాసన్ సాంగ్ ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. భాస్కరభట్ల రవికుమార్ రాసిన లిరిక్స్ ఫన్ ఫుల్ గా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ కాస్ట్ ప్రజెన్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది.



## ఏప్రిల్ 4 జియోస్టార్‌లో 'టచ్ మీ నాట్'

*వైవిధ్యమైన కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తూ అత్యంత ఆదరణ దక్కించుకున్న ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జియో హాట్ స్టార్ నుంచి మరో గ్రిప్పింగ్ క్రైమ్ డ్రామాను అందించనుంది.. అదే 'టచ్ మీ నాట్'. నవదీప్, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో నటించారు. రమణ తేజ తెరకెక్కించిన ఈ సిరీస్ ఏప్రిల్ 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సిరీస్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రధాన పాత్రధారులు సీరియస్ లుక్స్‌తో ఇన్‌టెన్స్ పాత్రల్లో నటించిన ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌ను గమనిస్తే ఈ సిరీస్ ఒక అత్యంత సున్నితమైన క్రైమ్ సంబంధిత విషయం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతుంది. ట్రైలర్‌లో ధీక్షిత్ శెట్టి సైకోమెట్రిక్ సామర్థ్యాలు కలిగిన పాత్రలో కనిపిస్తున్నాడు. అతను పోలీసులకు సహాయం చేస్తూ, బాధితుల తలలను తాకడం ద్వారా హంతకులను కనుగొనడానికి తన సైకోమెట్రీని ఉపయోగిస్తున్నట్లు చూపించారు. ఒక రహస్యం, అనేక ట్విస్ట్‌లతో సిరీస్ ముందుకు సాగుతుందని ట్రైలర్ చూస్తుంటే తెలుస్తుంది. ఈ రహస్యమైన క్రైమ్‌ను ఎవరు పరిష్కరిస్తారు? ఎవరు ఆ దెయ్యాన్ని వెంబడిస్తారు? థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ఆసక్తికరమైన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా సిరీస్ రూపొందిందని ట్రైలర్ అంచనాలను మరింతగా పెంచింది. నిజాన్ని బయటపెట్టడానికి ప్రయత్నించే ఎవరైనా చావును ఎదుర్కోవాల్సి వస్తుందనేదే ఈ రహస్యమైన కేసు కథలో ప్రధాన భాగం. ఈ ఆసక్తికరమైన సిరీస్ టైటిల్ "టచ్ మీ నాట్ ఏంటనేది కూడా తెలుస్తుంది. కోమలీ ప్రసాద్, సంచిత పూనాంచ కీలక పాత్రల్లో నటించారు. అశ్వత్థామ చిత్రాన్ని తెరకెక్కించిన రమణ తేజ దీన్ని తెరకెక్కించారు.*

## పెళ్లి కాని ప్రసాద్ ప్రేక్షకులని నవ్వించడానికి చేసిన సినిమా : హీరో సప్తగిరి



సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (SVC) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పెళ్ళికాని ప్రసాద్ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్ లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్ లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో పెళ్లి కాని ప్రసాద్ కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది. డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్ గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్నచిన్న డౌట్స్ ఉంటే మారుతి గారి వద్దకి తీసుకువెళ్లి వినిపించాము. ఆయన విని చాలా బాగుందని చెప్పి ఫస్ట్ కాపీ తో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాపీ తీసుకెళ్లి మారుతి గారి ఇంట్లోనే హోమ్ థియేటర్ లో చూశాం .ఆయన సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినందించారు. అలా మీ ముందుకు వస్తున్నాం.

**టైటిల్ సెలక్షన్ ఎవరిది?**

డైరెక్టర్ గారి ది. వెంకటేష్ గారి కెరీర్ లో ఐకానిక్ క్యారెక్టర్ పెళ్లి కాని ప్రసాదు. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్ ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది

**ఎస్వీసీ రిలీజ్ గురించి ?**

అనిల్ అన్నకి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్‌సిగారు ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్విసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరియర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టర్ గా దిల్ రాజు గారి బ్యానర్ లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రభాస్ గారు, వెంకటేష్ గారు, దిల్ రాజు గారు, శిరీష్ గారు, మారుతి అన్న, అనిల్ రావిపూడి అన్న అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**డైరెక్టర్ అభిలాష్ గురించి?**

అభిలాష్ చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. తను స్క్రిప్ట్ చెప్పినప్పుడే 70% డైలాగ్ వెర్షన్ తో చెప్పాడు. ఒక కమెడియన్ ని నవ్వించడం అంత ఈజీ కాదు. కానీ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఆ హ్యూమర్ స్క్రీన్ పైకి వచ్చింది ఖచ్చితంగా ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**ట్రైలర్ చూపించిన శాసనాల గ్రంథం గురించి చెప్పండి?**

ఇది చాలా ఫన్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్. శాసనాల గ్రంథంలో కట్నాల గురించి తాత ముత్తాతల నుంచి ఆ గ్రంథంలో పొందుపరిచి ఉంటారు. కట్నం తీసుకోవడంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఆ గ్రంథంలో ఉంటాయి. అందులో ఉన్న రూల్స్ ప్రకారం కట్నం వస్తేనే పెళ్లి జరుగుతుంది. ఈ విషయంలో ఫాదర్ సన్ కాన్ఫ్లిక్ట్ ఆసక్తికరంగా వుంటుంది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com RNI: TELTEL12215